# వాస్తవం డెయిలీ. కామ్

సోమవారం 13.04.2026

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్ల హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# ఆగని కూల్చివేతలు



- ఐలాపూర్‌లో మళ్లీ దూసుకొచ్చిన హైడ్రా బుల్డోజర్
- హైకోర్టు మందలించినా మారని కూల్చివేతల తీరు
- ప్రధాన రహదారి పక్కన ఉన్న ఇల్లు నేలమట్టం
- అడ్డుకున్న స్థానికులు.. భవనంపైకి ఎక్కిన యువకుడు
- హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యంతో పొరుగింటిపైకి శిథిలాలు

**పేదల ఇండ్ల కూల్చబోమని చెబుతూనే మళ్లీ హైడ్రా విధ్వంసం సృష్టించడంపై బాధితులు ఆగ్ర హించారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో ఆదివారం కూడా బుల్డోజర్లు దూసుకు రావడంతో అధికారులపై బాధితులు దుమ్మెత్తిపో శారు.**

**హైదరాబాద్, ఏప్రిల్ 12 :**

పేదల ఇండ్ల కూల్చబోమని చెబుతూనే మళ్లీ హైడ్రా విధ్వంసం సృష్టించడంపై బాధితులు ఆగ్ర హించారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో ఆదివారం కూడా బుల్డోజర్లు దూసుకు రావడంతో అధికారులపై బాధితులు దుమ్మెత్తిపో శారు. ఐలాపూర్‌లో సర్వే నంబర్లు 1నుంచి 220 వరకు ప్రభుత్వ భూమి అంటూ శనివారం 860 ఎకరాల భూమిని హైడ్రా స్వాధీనం చేసుకొని అక్కడ ఫెన్సింగ్ వేస్తున్నది. ఈక్రమంలో రెండోరోజు ఆది వారం కూడా హైడ్రా బుల్డోజర్లు పేదల ఇండ్లపైకి దూసుకెళ్లాయి. ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న 208 సర్వే నంబర్‌లోని ఓ ఇంటిని కూల్చేందుకు వచ్చిన అధికారులతో కుటుంబసభ్యులు, బంధువు లు, స్థానికులు వాగ్వాదానికి దిగారు. జేసీబీ వాహ నానికి అడ్డుపడ్డారు. భవనం పైకి ఎక్కిన వ్యక్తిని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. ఆందోళన చేస్తున్న ప్రతి ఒక్కరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భారీ పోలీసు బందో బస్తు మధ్య భవనాన్ని కూల్చేశారు. అన్ని అనుమతులున్నా ఎలా కూల్చేస్తారని బాధితులు అధికారులను ప్రశ్నించారు. కొన్నేండ్లుగా తాము ఈ భూమిలో పంటలను సాగు చేసుకున్నామని, 2011 నుంచి ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని బాధితులు చెప్పారు. కోర్టు శనివారం ఇచ్చిన ఉత్త ర్వుల్లో మరో సర్వే నంబర్ ఉన్నదని, ఈ సర్వే నంబర్‌లో నిర్మాణాలు అక్రమంగా కట్టుకున్నారం టూ హైడ్రా సిబ్బంది వారిని అక్కడినుంచి పంపేస్తూ ఎవరైనా అటువైపు వస్తే వారిని అదుపులోకి తీసుకో వడం కనిపించింది. ఒకవైపు భవనం కూల్చివేత జరుగుతుండగానే మరోవైపు ఆ శిథిలాలన్నీ పక్కనే ఉన్న మరో భవనంపై ఎగిరిపడ్డాయి. దీంతో చుట్టుపక్కల వాళ్లంతా భయాందోళన చెందారు. ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యంగా చేస్తున్న కూల్చివేతలపై స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇదే సమయంలో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పైకి కూల్చివే స్తున్న ఇంటి గోడ పడటంతో అపార్టుమెంట్‌లోని ప్రజలు భయంతో బయటకు పరుగులు తీశారు. స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించడంతో హైడ్రా సిబ్బంది పక్క అపార్టుమెంట్‌పై పడిన గోడను తీసేశారు. ఐలాపూర్‌లో ముఖీం ఫాంహౌస్‌ను పూర్తిస్థాయిలో నేలమట్టం చేసి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అంతేగాక 1నుంచి 220 సర్వేనంబర్ గల భూముల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో కూడా అధికారులు ఫెన్సింగ్ వేయించేలా చర్యలు తీసుకున్నారు. రెండో రోజు ఆదివారం ఉదయం నుంచే హైడ్రా అధికారులు, పోలీసులు, హైడ్రా సిబ్బంది ఐలాపూర్‌లో హడావుడిగా కనిపించారు. ఐలాపూర్ సహా చుట్టుపక్కల ఉన్న తండాల్లో హైడ్రా, పోలీసుల వాహనాల సైరన్లతో స్థానికులు ఎప్పుడేం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కనిపించారు.

### జూలై 3 నుంచి

# అమర్‌నాథ్ యాత్ర

### ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్



**శ్రీనగర్ :** అమర్‌నాథ్ యాత్ర జూలై 3న ప్రారంభమై ఆగస్టు 28 వరకు కొనసాగ నుంది. 57 రోజుల పాటు జరిగే ఈ యాత్ర మొదటి బ్యాచ్ జూలై 1న ప్రయా ణాన్ని ప్రారంభిస్తుంది. యాత్ర కోసం ఈ నెల 15 నుంచి రిజిస్ట్రేషన్ చేసుకో వచ్చు. జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ ఎల్‌జీ సిన్హా ఆదివారం రాజ్‌భవన్‌లో ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 13 నుంచి 70 ఏండ్లలోపు వయసు గల వారిని యాత్రకు అనుమతిస్తారు. సంప్రదా య నున్వాన్-పహల్గాం, బలతల్-గండేర్‌బల్ మార్గాల్లో యాత్ర సాగుతుంది. దేశ వ్యాప్తంగా నిర్దేశిత 556 బ్యాంక్ శాఖల్లో లేదా శ్రీ అమర్‌నాథ్‌జీ ష్రైన్ బోర్డ్ వెబ్‌సైట్‌లో యాత్రికులు తమ పేరు నమోదు చేసుకోవచ్చు. యాత్రికులకు ఈసారి ఆర్‌ఎఫ్‌ఐడీ కార్డులను అందించి వారి భద్రతను ట్రాక్ చేయనున్నారు. వారి ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచారు.

# ఆర్‌సీబీ ధనాధన్..

సాల్ట్, కోహ్లీ, పటిదార్ వీర విహారం

ముంబైపై బెంగుళూరు అద్భుత విజయం



6లో..

# తండ్రిని ఏడిపించొద్దు



6లో..

- కవిత పార్టీ పెట్టాలనుకోవడం ఆమె వ్యక్తిగతం..
- వ్యక్తిగత సమస్యలతో పెట్టే పార్టీలు సక్సెస్ కావు
- జైలుకు వెళ్తే సీఎం అవుతామనుకోవడం భ్రమ..
- పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చి నష్టపోయాం
- మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చే అంశాన్ని పరిశీలిస్తాం
- గతంలో తప్పులు చేశాం.. సరిదిద్దుకుంటాం..
- కార్యకర్తలే కేంద్రంగా రాజకీయాలు చేస్తాం
- 2027లో పాదయాత్ర చేపడతా..
- మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ వ్యాఖ్యలు

# అమెరికా-ఇరాన్ చర్చలు విఫలం

### అణు కార్యక్రమం, హోర్ముజ్‌పై చిక్కుముడి

### ఎలాంటి ఫలితం లేకుండానే ముగింపు



**ఇస్లామాబాద్/వాషింగ్టన్/టెహ్రాన్, ఏప్రిల్ 12:** ప్రపంచం ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసిన అమెరికా-ఇరాన్ చర్చలు విఫలమయ్యాయి. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు సుమారు 21 గంటల పాటు సుదీర్ఘంగా చర్చలు జరిగినా ఎలాంటి ఫలితం లేకుండానే ముగిశాయి. చర్చలు సానుకూ లంగా జరుగుతున్నట్టు తొలుత అంచనాలు వెలువడి నా.. ఇరాన్ అణు కార్యక్రమం, హోర్ముజ్ జలసంధి అంశాలపై చిక్కుముడి పడింది. యుద్ధంతో సాధించ లేని అంశాలను అమెరికా కోరుతోందని ఇరాన్ మండిపడగా.. ఏమాత్రం సాధ్యంకాని షరతులను ఇరాన్ పెట్టిందని అమెరికా స్పష్టం చేసింది. చర్చలు విఫలం కావడంతో కాల్పుల విరమణ కొనసాగడంపై సందేహాలు నెలకొన్నాయి. ఏ క్షణమైనా పరస్పర దాడులు ప్రారంభం కావొచ్చనే ఆందోళన వ్యక్తమ వుతోంది. ఇస్లామాబాద్‌లోని సెరీన్ హోటల్‌లో శని వారం సాయంత్రం ప్రారంభమైన చర్చలు రాత్రంతా కొనసాగాయి. ఇరాన్ తరఫున పార్లమెంటు స్పీకర్ గలీబఫ్, విదేశాంగ మంత్రి అరాగ్చీ, అమెరికా నుంచి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్‌తోపాటు పాక్ ప్రధాని షెహబాజ్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ కూడా చర్చల్లో పాల్గొన్నారు. తొలిదశ చర్చలు రాత్రి 10 గంటలకు ముగించారు. భోజన విరామం అనంతరం తిరిగి చర్చలు చేపట్టారు. విదేశాల్లోని ఇరాన్ ఆస్తుల విడుదల, లెబనాన్‌పై దాడులను పరిమితం చేయడం వంటి పలు అంశాలపై అమెరికా నుంచి సానుకూల త వ్యక్తమైంది. అమెరికా పెట్టిన పలు డిమాండ్లను పరిశీలించేందుకు ఇరాన్ సిద్ధమైంది. అయితే ఇరాన్ అణు కార్యక్రమం, హోర్ముజ్ జలసంధి అంశాల్లో ప్రతిష్ఠంభన నెలకొందని దౌత్యవర్గాలు వెల్లడించా యి. చర్చలు ఎటూ తేలకపోవడంతో అమెరికా, ఇరాన్ బృందాలు ఆదివారం మధ్యాహ్నమే పాక్‌ను వీడాయి. అయితే ఇరుదేశాల కీలక నేతలు వెళ్లిపోయినా.. దౌత్యవేత్తలు, ఉన్నతాధికారులు ఇస్లామాబాద్‌లోనే ఉండి చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లే ప్రయ త్నం చేస్తారని తొలుత వార్తలు వెలువడ్డాయి. కానీ అమెరికా, ఇరాన్ బృందాల్లో ఎవరూ కూడా ఇస్లా మాబాద్‌లో ఉండిపోలేదని దౌత్యవర్గాలు వెల్లడిం చాయి. కాగా, దౌత్యపరిష్కారం కోసం ప్రయత్నాలు సాగేందుకు వీలుగా కాల్పుల విరమణను పొడిగిం చాలని ఒమన్ ఆదివారం అమెరికా, ఇజ్రాయెల్‌లకు విజ్ఞప్తి చేసింది.

# బెల్లంపల్లి పోలీసు హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించిన డీజీపీ

**వాస్తవం, బెల్లంపల్లి,ఏప్రిల్ 12:**

బెల్లంపల్లి ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని దుర్గా మాత దేవాలయాన్ని ఆదివారం రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. 1998వ సంవత్సరంలో బెల్లంపల్లి సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా పనిచేసిన రోజులను ఆయన పోలీసు అధికారులతో కలిసి గుర్తు చేసుకున్నారు. తాను బెల్లంపల్లిలో పని చేసిన కాలంలో ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో దుర్గాదేవి ఆలయం, చర్చి, మసీదు నిర్మాణాల కోసం భూమి పూజ నిర్వహించి దుర్గా మాత విగ్రహ ప్రతిష్టాపన చేపట్టిన విషయాలను గుర్తుకు తెచ్చుకున్నారు. 1998 వ సంవత్సరంలో అప్పటి జ్ఞాపకాలను రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంపత్, పోలీస్ సిబ్బంది డిజిపి శివధర్ రెడ్డికి ఫోటోల రూపంలో చూపెట్టడంతో అప్పటి పరిస్థితులను గుర్తుచేసుకొని భావోద్వేగం చెందారు. బెల్లంపల్లి ప్రాంతంతో పాటు పోలీసు హెడ్ క్వార్టర్స్‌తో తనకు ఉన్న సంబంధాలను గుర్తు చేసుకుని పోలీసు అధికారులు, సిబ్బం దితో అప్పటి ఆనం దాన్ని పంచుకున్నారు.



## ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు

### మాజీ జెడ్పిటిసి ఇర్పా శాంత



వాస్తవం : చర్ల

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలయిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో చర్ల మండలంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ జెడ్పిటిసి ఇర్పా శాంత శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు మరింత ఉన్నత చదువులు చదవి తల్లిదండ్రులకు, మీరు చదివిన కళాశాలకు మరియు మన మండలానికి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల మార్గదర్శకం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలక పాత్ర పోషించిందని ఆమె అభినందించారు. పరీక్షల్లో విజయం సాధించిన ప్రతి విద్యార్థి మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేక పోయామని బాధపడకుండా బాగా చదివి మరొక్కసారి పరీక్షలు రాసి పాస్ అవుతారని, రేపటి భవిష్యత్ కోసం శ్రమించే ప్రతి విద్యార్థికి నేను అండగా ఉంటానన్నారు. మీరు బాగా చదవి ఉన్నత చదువులు చదివి నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రం అని తేడా లేకుండా దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు.

## నవోదయ పరీక్షలో సీటు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం



వాస్తవం : బీర్కూరు

బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన మాచబోయిన ఆత్మరామ్,మమత గార్ల కుమార్తె మాచబోయిన యశస్విని జవహర్ నవోదయ పరీక్షలో కామారెడ్డి జిల్లాలో 19వ ర్యాంకు సాధించడం జరిగింది. యశస్విని నిజాంసాగర్ నవోదయ పరీక్షలా మంచి ర్యాంక్ సాధించినందుకు కిష్టాపూర్ గ్రామ యువ నాయకుడు బుజ్జముల భాస్కర్ ఆధ్వర్యంలో యశస్విని కి సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అట్కరి కృష్ణ వార్డ్ మెంబర్ లు గోపాల్,సాయిలు, అరుణ,కృష్ణమూర్తి,గ్రామ యువకులు నర్సారెడ్డి సంజీవ్,మల్లేష్, హన్మాండ్లు యాదు, కాంత్ రావు పాల్గొనడం జరిగింది.


మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్టుల సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి, జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110


## విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి

### కష్టపడి కాదు ఇష్టపడి చదవండి

### విశ్రాంత ప్రదానోపాధ్యాయులు తాతారావు



వాస్తవం : చర్ల

విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవడానికి ఉన్నత పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదివి, ఉత్తమ ఫలితాలు సాధించడం చాలా ముఖ్యమని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విశ్రాంతి ఉపాధ్యాయులు బిఆర్ ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతరావు అన్నారు.విజయగౌరి దంపతుల కుమారుడు దొడ్డి హరిసాయి – సింధు దంపతుల కుమార్తె అన్విత జన్మదినం సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు బియ్యం, విద్యార్దులకు భోజనం, స్వీట్స్, పండ్లను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విద్యార్ది నిలయ కమిటీ సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తాతారావు విద్యార్దులను ఉద్దేసించి ప్రసంగించారు. చిన్ననాటి నుండే చదువులపై ఇష్టం పెంచుకోవాలని సూచించారు. చదువులపై శ్రద్ధకనపరిచి క్రమం తప్పకుండా పాఠశాలకు వెల్లి తరగతి గదిలో ఉపాధ్యాయులు బోదించే పాఠాలను ఆలకించాలని విజ్ఞప్తి చేసారు. బాల్యం దశ నుండే క్రమశిక్షణ అలవరుచుకొని చదువులపై దృష్టి సారించాలని కోరారు. ప్రతి విద్యార్ది భవిష్యత్ లో తాము ఏమి కావాలనుకుంటున్నారో లక్ష్యంను నిర్దేసించుకొని ముందుకు సాగితే తప్పక విజయం సాదిస్తారని వివరించారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ తమను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. మారుమూల గ్రామాల నుండి వచ్చి చదువులతో పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలపై పట్టు సాదించడం అబినందనీయమని అన్నారు. చిన్ననాటి నుండే చదువులతో పాటు జాతీయ భావాలు, దేశభక్తి కలిగిన విద్యార్దులను తీర్చిదిద్దుతున్న వనవాసీ కళ్యాణ పరిషత్ కృషి అమోఘమని ప్రశంసించారు. దాతల నమ్మకానికి అనుగుణంగా ఉన్నత చదువులు చదివి జీవితంలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పూజారిగూడెం ప్రాదమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు చిట్టిపోతుల వేణుగోపాల్, దొడ్డి విజయగౌరి, కొమరం భీం విద్యార్ది నిలయ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, వనవాసీ జిల్లా సహ సంఘటనా కార్యదర్శి గొంది శోభన్‌బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, నిలయ కమిటీ సభ్యులు లవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## మండుతున్న వేసవిలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

### మానవత్వం చాటుకున్న భూపాలపల్లి పెరుక సంఘం



వాస్తవం : భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో పెరుక సంఘం ఆధ్వర్యంలో మండుతున్న వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆదివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు విశేషంగా స్పందించి, పెద్ద ఎత్తున పాల్గొని సేవను వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు భారత శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు చల్లదనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు కారుకూరి సతీష్, కౌన్సిలర్ మోత సహదేవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బాదం శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవిందుల శ్యామ్,కార్యనిర్వహణ సబ్యులు కర్రే రమేష్, గొల్ల రాజు, లగిశెట్టి సురేష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్, పెంట సదన్న యాదవ్ తదితరులు పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి ఎండల్లో ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రజలకు ఉపశమనం కలిగించిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.ఈసేవా కార్యక్రమాన్ని ప్రజలు అభినందిస్తూ, సంఘం సభ్యుల సేవా స్ఫూర్తిని ప్రశంసించారు.

## సిరిసిల్ల సెస్‌ని ఎన్‌పిడిసిఎల్ లో విలీనం చేయాలి

### సిరిసిల్ల పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు బియ్యంకార్ శ్రీనివాస్




వాస్తవం : సిరిసిల్ల

సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్ సిరిసిల్ల ఎన్ పి డిసిఎల్‌లో కలవాలని రాష్ట్ర హైకోర్టులో కేసు నమోదు చేశారు. వినియోగదారులకు మెరుగైన సేవ జరగాలని ఉద్దేశంతో కేసు వేయడం జరిగిందని,ఎన్ పి డిసిఎల్‌లో కలవడంతో మన కష్టాలు తిరిగిపోతాయని సిరిసిల్ల పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు బియ్యంకార్ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ సందర్భంగా సిరిసిల్లలో ఆదివారం శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... జిల్లాలోని వేములవాడ కొండపోచమ్మ టెంపుల్ కు పోల్స్ కు సెస్ వాళ్ళు మూడు లక్షలు అడిగారని, ఎన్ పి డిసిఎల్ తో పదివేలకే 20 పోల్లు మంజూరుచేసినారని, రైతులకు, విద్యుత్ వినియోగదారులకు అతి తక్కువతో కనెక్షన్లు మంజూరు చేయించి పనిచేయడం జరుగుతుందని,ఎన్ పి డిసిఎల్ లో సెస్ ని విలీనం చేయాలని కోరారు. సెస్ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలపై ముక్కు పిండి వసూలు చేశారని, అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శించారని , ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ సమస్యలపై విద్యుత్తు బాట నిర్వహించడం జరుగుతుందని, తద్వారా అన్ని సమస్యలు దళారీ లేకుండా పనులు జరుగుతాయని శ్రీనివాస్ తెలిపారు.ఈ సమావేశంలో పౌర సంక్షేమ సమితి ఉపాధ్యక్షులు చికోటి అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి కుసుమ గణేష్, కోశాధికారి చిప్ప దేవదాస్, సభ్యులు మేరాజ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# టాప్ 10లో 780 మంది మా విద్యార్థులు

## రెసోనెన్స్ సంస్థల ఎండి పూర్ణచందర్రావు

వాస్తవం : జూబ్లీహిల్స్

ఇంటర్ పబ్లిక్ పరీక్షలు(2026) ఫలితాలలో రెసోనెన్స్ జూనియర్ కళాశాలలు ప్రభంజనం సృష్టించాయి. అకడమిక్ క్రమశిక్షణ, అధ్యాపకుల కృషితో ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. ముఖ్యంగా స్టేట్ టాప్ 5లో 345, టాప్ 10లో 780 మంది విద్యార్థులు ఉన్నారు. సీనియర్ ఇంటర్లో రేవంత్ వంగల (994/1000), షేక్ ఐరా జాసియా (995/1000) స్కోరుతో టాపర్లుగా నిలిచారు. ఎంపీసీ, బైపీసీ విభాగాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. కఠోర శ్రమ, అంకితభావం, క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్తో రెసోనెన్స్ కు గర్వకారణంగా నిలిచారు. రెసోనెన్స్ జూనియర్ కళాశాలల్లోని పటిష్టమైన విద్యా విధానం, నిపుణులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం, నిరంతర ప్రోత్సాహానికి ఈ ఫలితాలు నిలువెత్తు నిదర్శనం.ఈ సందర్భంగా రెసోనెన్స్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు. టాప్ 10 లో 780 మంది విద్యార్థులు మా విద్యార్థులు అని అన్నారు.జూనియర్ ఇంటర్లో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు 468 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచిన కావ్యశ్రీ సవరద్, మీర్జా ఇబ్రహీం అహ్మద్, కనుకుల సస్య రెడ్డి, ఏ నాగ సాయి హిమేష్, ముక్కామల్ల జ్ఞానేశ్వరి, దేశెట్టి సరయు నక్షత్ర, మాలే భావిక, మడపాటి సాహితీ, మేగవత్ వసుంధర, మర్రి జయ చంద్ర, సింగు ఇందుశ్రీ, పరెళ్ల బాల త్రిపుర, దారెడ్డి హన్సిక, బీ రాజేందర్, బాలే శ్రీధర్, ఏ నాగార్జున రెడ్డి, బెలుగురీ శ్రీనివాసులు.జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు 437 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచిన వారు.. ఆకుల సాయి శివలాస్య, గెడ్డ ధీరజ్ కుమార్, వరాల దుర్గ అంజలి, పొన్నూరి హిమద్యుతి, ఎర్వ అక్షయ, ధమ్మన్నగారి స్నేతిక రెడ్డి, కాశ్వి సర్వే, ప్రణవి మిర్యాల లు ఉన్నారు అని వెల్లడించారు.



# అర్ధరాత్రి జ్యువలరీ షాపులో దొంగతనానికి యత్నం



## పట్టుకోబోయిన యజమానిపై దాడి చేసిన దొంగలు

వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలోని భవాని జ్యువలర్స్ లో శనివారం అర్ధరాత్రి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించగా షాపు యాజమాని షట్టర్ పగలగొడుతున్న శబ్దాలను గమనించి స్థానికుల సహాయంతో దొంగలను పట్టుకునే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలో ఒకరు దొరకగా,మరొకరు యజమాని తలపై రాడుతో కొట్టి పారిపోయాడు.విషయం తెలుసుకున్న సిఐ రంగాకృష్ణ,ఎస్ఐ సుభాష్ గౌడ్ లు పోలీస్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా దుండగులు మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తించారు.యజమాని అప్రమత్తంగా ఉండడంతో ఎటువంటి ఆభరణాలు చోరీకి గురి కాలేదు.గాయపడిన సురేందర్ ప్రస్తుతం మేడ్చల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.భవాని జ్యువలర్స్ యజమాని సురేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

# సర్కార్ పనితీరుకు ఇందిరమ్మ ఇళ్లు గీటురాయి

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

వాస్తవం : శంకరపట్నం

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం పనితీరుకు ఇందిరమ్మ ఇళ్లు గీటురాయిగా నిలుస్తున్నాయని మానకొండూరు ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు.మానకొండూర్ మండలం మద్దికుంట,పచ్చునూరు గ్రామాల్లో ఆదివారం జరిగిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి పేదోడి ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నదన్నారు.పేదల సొంతింటి కలలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ఇళ్ల పథకానికి ఆదరణ రోజురోజుకు పెరుగుతున్నదని, ప్రభుత్వ పనితీరుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం గీటురాయిగా నిలుస్తున్నదని ఆయన పేర్కొన్నారు. రెండో విడత ఇందిరమ్మ పిల్ల మంజూరు జరగనున్న నేపథ్యంలో తొలి విడత ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు జరుపుకోవాలని, ప్రగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.మద్దికుంటలో గుంజపడుగు లక్ష్మీ - శంకర్, బొమ్మ మమత - రమేష్ దంపతుల నూతన గృహాలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. పచ్చునూరులో నేలవేణి ప్రసన్న - కుమార్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇంటిని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తన సతీమణి,అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనురాధతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి వారికి అభినందించారు.అనంతరం వచ్చునూరులో అంగన్వాడీ టీచర్ ఉయ్యాల రాజమణి - రాయమల్లు దంపతుల కుమారుని వివాహం ఇటీవల కాగా, సతీ సమేతంగా వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను శుభాశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మద్దికుంట సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, మద్దికుంట, పచ్చునూరు, మానకొండూర్ పార్టీ అధ్యక్షులు కే.శ్రీనివాస్ గౌడ్, బీ. మల్లయ్య గౌడ్, తాళ్లపల్లి నరేష్ గౌడ్, పార్టీ నాయకులు ఎస్ ఎల్ గౌడ్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, మర్రి ఓదెల యాదవ్, తిరుమల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల ప్రభంజనం





వాస్తవం : చర్ల

ఇంటర్ పరీక్షల ఫలితాల్లో చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ఉత్తమ ఫలితాలతో మెరుగైన స్థానంలో నిలిచారు. వివరాల్లోకి వెళితే.. చర్లకు చెందిన సీనియర్ ఇంటర్ విద్యార్థిని బిట్రగుంట తనుష్య ఎంపీసీ గ్రూపులో 1000కి 986 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. కళాశాలలో ద్వితీయ స్థానంలో టాపర్గా నిలిచారు.అలాగే ఇదే కళాశాలకు చెందిన బిట్రగుంట లాస్యలహరి 470 / 465 మార్కులతో ఉత్తీర్ణత సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో టాపర్గా నిలిచారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

# రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన మా కళాశాల విద్యార్థులు

## మాస్టర్స్ జూనియర్ కళాశాల ఎండి.రమేష్

వాస్తవం : జూబ్లీహిల్స్

ప్రతి సంవత్సరం తమ కళాశాలలో పరిణితి చెందిన అధ్యాపకుల టీం ని ఏర్పాటు చేసుకొని, విద్యార్థుల ప్రతిభను వెలికితీసి ఉత్తమ ఫలితాలను కనబరుస్తోంది జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా చెక్ పోస్ట్ లో ఉన్న మాస్టర్స్ జూనియర్ కళాశాల. అదే పరంపర ని కొనసాగిస్తూ ఈ సంవత్సరం (2026) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో తమ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని మాస్టర్స్ జూనియర్, కళాశాల ఎండి, ప్రిన్సిపల్ కె రమేష్ మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటన లో తెలిపారు. 13 ఏళ్ల నుంచి మేము పడ్డ కృషి ఫలితమే రాష్ట్రస్థాయిలో విద్యార్థిని,విద్యార్థులు సత్తా చాటడం అని అన్నారు. రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన విద్యార్థిని, విద్యార్థులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు అని ప్రకటనలో తెలిపారు.ఈ విజయానికి దోహదపడిన తమ అధ్యాపకులను, సిబ్బందిని ప్రత్యక్షంగా అభినందించారు. మరో డైరెక్టర్ ఎస్-ఎల్ నరసింహా మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎం.డి. ఫర్హాన్( ఎంపీసీ 993 ), నస్రీన్ సుల్తానా ( బైపిసి 991 ), ఆర్.వర్ధిని యాదవ్ ( ఎంఈసి 982 ) లు తో పాటు మొదటి సంవత్సరం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ ను కనబరిచారని అన్నారు ఏది ఏమైనా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటర్మీడియట్ చదువు కొరకు విద్యార్థిని, విద్యార్థులకు ( మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం) మాస్టర్స్ కాలేజీ చదువుల తల్లి సంస్థగా చెప్పవచ్చు.



# అత్యాధునిక టెక్నాలజీతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు

## మంత్రి పొన్నం ప్రభాకర్

వాస్తవం : చిగురుమామిడి

హుస్నాబాద్ గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు త్వరలోనే నష్ట పరిహారం అందజేసి కాల్వల పనులు పూర్తి చేస్తామని,కాలువల నిర్మాణానికి భూములు కోల్పోతున్న మండలంలోని ప్రతి రైతు సహకరించాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ రైతులను కోరారు.ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ ఏర్పాటు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో కలిసి స్థల పరిశీలన కోసం చర్చించారు.తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించే లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను అత్యాధునిక టెక్నాలజీతో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.నర్సరీ నుండి 12వ తరగతి వరకు సిబిఎస్ సిలబస్  ఉండేలా విద్యాశాఖతో కలిసి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు,చిగురుమామిడి రైతు వేదికలో వ్యవసాయ యాంత్రికరణ పథకం 2025-26 సంవత్సరం పథకం ద్వారా లబ్ధిదారులైన రైతులకు వ్యవసాయ పనిముట్లు,యంత్రాలను పంపిణీ చేశారు.రాష్ట్రంలో ప్రతి రైతుకు సబ్సిడీలో వ్యవసాయ పనిముట్లు అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఇంకా అర్హులైన రైతులు అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.5 ఎకరాల కంటే ఎక్కువగా వ్యవసాయ భూమి ఉన్న రైతులు ఆయిల్ ఫాం సాగు చేసుకుంటే ఆర్థిక వృద్ధి సాధిస్తారన్నారు,చిన్న గ్రామాలలో యాభై ఎకరాలు పెద్ద గ్రామాల్లో వంద ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు.ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభాలు ఉన్నాయని,కోతులు,పకృతితో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు.సిద్దిపేట జిల్లా నర్మట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించి ఆయిల్ ఫామ్ సాగులో సందేహాలు నివృత్తిచేసుకోవాలన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు రావాలంటే పిల్ల పాపలతో వచ్చి తీసుకెళ్లే పరిస్థితి ఉండేదని,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో వెనువెంటనే చెక్కులను అందజేస్తున్నామన్నారు.హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి ఆయా గ్రామాల ప్రజలంతా సహకరించాలన్నారు,ప్రస్తుత వేసవికాలంలో రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే,ఆర్డీవో మహేష్ కుమార్,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తహశీల్దార్ ఎం రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మార్క రాజు, ఆయా గ్రామాల సర్పంచులు,మాజీ జెడ్పి ఫ్లోర్ గీకురు రవీందర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్,దాసరి ప్రవీణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,రైతులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# రాజేంద్రనగర్‌లో భారీ అగ్నిప్రమాదం

## ఇండ్ల మధ్యలో అగ్ని ప్రమాదాల స్థావరాలు

వాస్తవం : రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో శివరాం పల్లిలోని సర్వారెడ్డి కాలనీలో గల డెకొరేషన్ సామాగ్రి గోదాములో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. గోదాములో డెకరేషన్ కు వాడే ప్లాస్టిక్ వస్తువులు, థర్మకోల్, ఫ్లెక్సీలు అగ్నికి ఆహుతయ్యాయి. చుట్టుపక్క ప్రాంతాలలో దట్టమైన పొగ అలుముకోవడంతో స్థానికులు బాయాందోళనకు గురయ్యారు. పక్కనే ఉన్న భవనానికి కూడా మంటలు వ్యాపించాయి. స్థానికులు స్పందించి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది నాలుగు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోపక్క ఇండ్ల మధ్యలో అక్రమంగా వెలుస్తున్న గోదాములు అగ్ని ప్రమాదాలకు స్థావరాలుగా నిలుస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే స్పందించే అధికారుల తీరు విమర్శలకు తావిస్తోంది. ఇండ్ల మధ్యలో ఉంటూ అక్రమంగా గోదాముల నిర్వహణ చేపడుతున్న వారిపట్ల ఫైర్ సేఫ్టీ అధికారులు, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యులు తిరుపతి కలయిక



వాస్తవం : సిరిసిల్ల

అణగారిన వర్గాల విముక్తి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సాయుధ పోరాట బాటలో నడిచిన మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు తిప్పిరి తిరుపతి ని కోరుట్ల పట్టణంలో ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆపద్బాంధవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అక్కెనపల్లి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు.విప్లవ యోధుడు తిరుపతి నిప్రత్యక్షంగా కలుస్తామని కలలో కూడా ఊహించలేదని, అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసి ఒక నిబద్ధత గల నాయకుడు తిరుపతి తో సంభాషించడం తమకు లభించిందని భాస్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నవీన్, భద్ర, శ్రీకాంత్, గంగాధర్ పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనానికి ఘనంగా ఏర్పాట్లు

## గ్రామస్తులకు ఆహ్వాన పత్రిక అందజేసిన నిర్వాహకులు

వాస్తవం : రాజేంద్రనగర్

హిందూ ఐక్యతను బలోపేతం చేయడం, సాంప్రదాయ విలువలను కాపాడడం లక్ష్యంగా రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్‌లో నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనానికి భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 19న సాయంత్రం 5:30 గంటలకు శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ సమ్మేళనం జరగనుంది. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు సమ్మేళన కమిటీ అధ్యక్షులు బి.కుమార్, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సి.చంద్రమౌళి గౌడ్, బండారి బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులకు హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో హిందూ భక్తులు,ప్రజలు హాజరుకావాలని కోరారు. హిందూ సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, సాంస్కృతిక పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. దామర్చేడ్ శ్రీశ్రీశ్రీ శంకర్ స్వామీజీ శ్రీమాణికేశ మహాసంస్థానం, తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, బ్రహ్మర్షి రేవల్లి రాజుశర్మ, చండీ ఉపాసకులు భక్తిటీవీ కోటి దీపోత్సవ ప్రధాన పురోహితులు, ముఖ్య వక్త డాక్టర్.వేద ప్రకాష్, మహిళా వక్త జి.ప్రసన్నలక్ష్మి తో పాటు పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు.హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి గొప్పతనం, యువత బాధ్యతలపై ప్రసంగ ఉపన్యాసాలు జరగనున్నాయి. భద్రతా చర్యలు, పార్కింగ్ సదుపాయాలు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించేందుకు నిర్వాహకులు చర్యలు చేపట్టారు. సమ్మేళనం శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కోరని శ్యామ్, కోరని నరేందర్, దేవులపల్లి భాస్కరరావు, ఓగిరాల హరికిషన్, ఎం. సురేష్, రమేష్, రిపోర్టర్ రామకృష్ణ, రాజేందర్, నర్సింగ్ రావు, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మండల ఉపాధ్యక్షునిగా రాసమల్ల శ్రీనివాస్



వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం మండల బిజెపి ఉపాధ్యక్షులుగా కరీంపేట గ్రా మానికి చెందిన రాసమల్ల శ్రీనివాసును నియమించారు. శ్రీ నివాస్ మాట్లాడుతూ  నాపై నమ్మకంతో శంకరపట్నం మండల బిజెపి ఉపాధ్యక్షులుగా  నియామకం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కి, మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ , కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రె డ్డి , జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి , రాష్ట్ర కౌన్సి ల్ సభ్యులు దండు కొమురయ్య, శంకరపట్నం మండల బి జెపి శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు .

# గ్రంథాలయాలతో మానసిక వికాసం

**రాష్ట్రవ్యాప్తం చేస్తే చక్కటి ఫలితాలు సాధన సాధ్యం**
**సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి**
**గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి**
**రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ అహ్మద్**
**వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర**
**అధ్యక్షులు ఖాజా విరాహత్ అలీ**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

గ్రంథాలయాలు నిశ్శబ్ద అధ్యయనంతో పాటు మానసిక వికాసానికి దోహదపడనుండగా, సెయింట్ మేరీస్ చేపట్టిన ఇంటింటా గ్రంథాలయ కార్యక్రమం చక్కటి ఫలితాలు ఇస్తుందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ అహ్మద్, రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ఖాజా విరాహత్ అలీ స్పష్టం చేశారు. ఆదివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో ఇంటింటా గ్రంథాలయ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. చారిత్రక పుస్తకాలతో పాటు ఆధునికత జోడించి నేటితరం సమాజానికి అందిస్తే చక్కటి ఫలితాలు సాధించవచ్చని, ఆ దిశగా దృష్టి పెట్టిన నిర్వాహకులు ఇన్నారెడ్డి ప్రశంసించక తప్పదని స్పష్టం చేశారు. ముఖ్యంగా 30 వేల పుస్తకాలను 3వేల మందికి పంచడం లక్ష్యంగా పెట్టుకోగా, ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో చేపట్టి రాష్ట్రవ్యాప్తం కోసం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తామని పేర్కొన్నారు. గ్రంథాలయాలు నిశ్శబ్ద వాతావరణశీ సృష్టించనుండగా, నూతన, చారిత్రాత్మక, సాహిత్య, సైన్స్, ఇతిహాసాది అంశాలపై అవగాహన పెరిగి దేశ భవిష్యత్తులో ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. మానవ నాగరికత, ఆధునిక, సాంకేతిక విజ్ఞానాన్ని రక్షించి కొత్త తరానికి అందించే ఈ మహోత్తర కార్యక్రమ విజయవంతానికి తమ వంతు సహకారం ఉంటుందని చెప్పారు. ఇంటింటా గ్రంథాలయాలు విజ్ఞానాన్ని, వికాసాన్ని, వివేకాన్ని పంచే జ్ఞాన కేంద్రాలుగా విలసిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి పుస్తకం మిస్సైల్ వలే పనిచేస్తుందని, అందులోని జ్ఞాన శక్తిని ఏకాగ్రతతో పొందవచ్చని తెలిపారు. నేటి యుద్ధాల్లో విధ్వంసర క్షిపణులు మానవుని మేధస్సు నుంచి పుట్టుకు రాగా, ప్రపంచ అభివృద్ధికి వినియోగిస్తే బాగుండేదని చెప్పారు. జ్ఞాన కేంద్రాలతో విశ్లేషణాత్మక శక్తి పెరుగుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించాలని కోరారు. 25 ఏళ్ల ప్రస్థానంలో వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఉన్నత శిఖరాలకు చేర్చిన సెయింట్ మెరిస్ రాష్ట్రంలోని అగ్రశ్రేణి పాఠశాలల్లో ఒకటిగా నిలుస్తుందని అన్నారు. విద్యను స్థిరాస్తిగా భావిస్తే ఉన్నత శిఖరాలకు చేరడం పెద్ద కష్టమేమీ కాదని స్పష్టం చేస్తూ ఆ దిశగా నేటి తరం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అయితే పుస్తక పఠనంతో విలువలతో కూడిన విద్య, నైపుణ్యత, మేధోశక్తి పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యమ నేత ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు పాల్గొన్నారు.




# హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతా

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**వాస్తవం : హుస్నాబాద్**

హుస్నాబాద్ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆదివారం నియోజకవర్గంలోని చిగురు మామిడి, హుస్నాబాద్, హస్నాబాద్ మండలం లోని పలు గ్రామాలలో పర్యటించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 1 నుండి 12 తరగతి వరకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను తీసుకొస్తుండడంతో స్థల పరిశీలన చేశారు. పాఠశాల ప్రాంగణంలోనే ప్రైమరీ, హై స్కూల్, జూనియర్ కాలేజీ ఉండేలా చర్యలు చేపట్టనున్నారు. రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీపై వ్యవసాయ పనిముట్లు రైతులకు పంపిణీ చేశారు. అలాగే హుస్నాబాద్ మండలంలోని కూచనపల్లి లో రూ.21.30 లక్షల వ్యయంతో మర్రి పంపు చెక్ డాం ఫీడర్ ఛానల్ కి శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ పట్టణంలో కొత్తచెరువు ఎల్లమ్మ చెరువు, పల్లె చెరువు, అభివృద్ధి పనులు పరిశీలించారు. పల్లె చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు, కట్ట సుందరీకరణ పనులపై ఆరా తీశారు. చెరువులో నిర్మితమవుతున్న గ్లాస్ బ్రిడ్జి పనులను పరిశీలించి పనుల్లో నాణ్యత ఉండాలని చెప్పారు. అనంతరం జిల్లెల్ల గడ్డ వద్ద అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో జరుగుతున్న పనులపై అటవీశాఖ అధికారులు మంత్రికి వివరించారు. ఇప్పటికే అర్బన్ ఫారెస్ట్ లో మట్టి ట్రాక్, వాటర్ పంపు అధికారులు మంత్రికి వివరించారు. పిల్లలను ఆకట్టుకునే విధంగా చిల్డ్రన్ పార్క్ లో క్రీడా సామాగ్రి పెట్టాలని ఆదేశించారు. సహజ సిద్ధంగా ఉండే వాటర్ ఫాల్స్ పై దృష్టి సారించాలన్నారు. పుట్టలోద్ది, గాడిద లొద్ది మధ్య లక్నవరం లాంటి కేబుల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని సూచించారు. వాచ్ టవర్లు ఎత్తైన గుట్టలపై నిర్మించాలన్నారు. అక్కన్నపేట మండలంలోని పోతారం (జె) గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వర్షాధారిత పంటల అభివృద్ధి పథకం కింద రైతులకు కూరగాయలు పెట్టెలు అందజేశారు. కూరగాయలు, ఆయిల్ ఫామ్, పట్టు పరిశ్రమ, వ్యవసాయ ఆధారిత పంటలు ఆదాయాన్ని ఆర్థిక పంటలను వేయాలన్నారు. కూరగాయల పంటలు వేయలేని రైతులు ఆయిల్ ఫాం సాగు చేయాలన్నారు. నంగునూరు మండలం నర్మెట లో గల ఆయిల్ ఫ్యాక్టరీని ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేస్తూ అక్కన్నపేట లో కూడా ఆయిల్ ఫామ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రతి గ్రామానికి 50 నుండి 100 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేసేలా సర్పంచులు రైతులను ప్రోత్సహించాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట ద్వారా అధిక దిగుబడితోపాటు మంచి ఆదాయం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట సంబంధించిన శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




**వాస్తవం : శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పోస్టర్‌ను తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం శంకరపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో విడుదల చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ రవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఏప్రిల్ 14న ఉదయం 9 గంటలకు కరీంనగర్‌లోని అంబేద్కర్ కోర్టు చౌరస్తా వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కేశవపట్నం గ్రామ వార్డు సభ్యుడు గుడిశాల తిరుపతి, నరసయ్య యాదవ్, గజ్జల రవి (మాల), ఈశ్వర్ (మాల), మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆరెపల్లి ఓదెలు, ప్రధాన కార్యదర్శి దామెర అశోక్ కుమార్, సంయుక్త కార్యదర్శులు ఆడేపు వంశీకృష్ణ, కొయ్యడ రాకేష్, కోశాధికారి దాసారపు కళ్యాణ్, ప్రచార కార్యదర్శి కనకం కుమార్ పాల్గొన్నారు. అలాగే అంబల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సముద్రాల సంపత్, కాశిపాక చంద్ర, మొగిలి అంబాల శ్రావణ్, మోరే సతీష్, మక్త గ్రామ శాఖ అధ్యక్షుడు కొండపలకల సంపత్, గడ్డం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

సిరిసిల్ల శాసనసభ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. ప్రజా పాలనను ప్రజల ముంగిటికి తీసుకువచ్చి వారి అవసరాలను తీర్చడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బడే దీపిక, బిక్షపతి, మ్యాన లావణ్య, రమేష్ నిర్మించిన ఇళ్లను ఆదివారం గ్రామ సర్పంచ్ కొం రమేష్ గౌడ్, ఏఎంసీ చైర్మన్‌తో కలిసి మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షలకు లబ్ధిదారులు తమవంతు సహకారం జోడించి భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఇళ్లు నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన ఆర్థిక సహాయం వల్లే తమకు సొంత ఇల్లు నిర్మించుకోవడం సాధ్యమైందని సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం, మహేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎవ్వరూ ఇల్లు లేకుండా ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గానికి మొత్తం 3,750 ఇళ్లను మంజూరు చేయగా, అందులో సుమారు 2,600 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఈవిషయంలో రాష్ట్రంలోనే సిరిసిల్లముందంజలో ఉందని పేర్కొన్నారు.



జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# ఫంక్షన్ హాల్ పూజ ఫంక్షన్‌కు హాజరైన మంత్రి



## ఫంక్షన్ హాల్‌కు మాజీ ఎమ్మెల్యే మంత్రి హాజరు

వాస్తవం : అందోల్

జోగిపేట పట్టణంలో నూతనంగా నిర్మించినఎం ఎం ఏసీ ఫంక్షన్ హాల్ కు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మన్నాపల్లి కుటుంబంవారు నిర్మించిననిర్మించిన ఎం ఎం ఏసీ ఫంక్షన్ హాల్ కు అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వారిని ఫంక్షన్ హాల్ యజమాని మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున గుప్తా ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. క్రాంతి కిరణ్ వెంట టిఆర్ఎస్ నాయకులు, మంత్రి వెంట మున్సిపల్ కౌన్సిలర్లు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, నాని, రంగ సురేష్ గుప్తాకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డులు తీసుకోవాలి

## పుస్తకాల నర్సింగ్ రావు



వాస్తవం : రాజేంద్రనగర్

భవన నిర్మాణ కార్మికులు కార్మిక శాఖ అందజేసే లేబర్ కార్డులను తీసుకోవాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కన్య గారి నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం రాజేంద్రనగర్ లోని సిపిఐ మండల కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ లో లేబర్ కార్డులు, శ్రమ కార్డుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పుస్తకాల నర్సింగ్ రావు మాట్లాడుతూ... రాజేంద్రనగర్ మండలంలో వివిధ లేబర్ అడ్డాలలో చాలామంది భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డులు లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్డులను తీసుకోవాలని సూచించారు. కార్మిక శాఖ అందించే ఈ కార్డులతో కార్మికులు ఏ విధంగా లబ్ది పొందవచ్చో వివరించారు. సుమారు వంద మందికి ఈ కార్డులను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జె. ఆనంద్ గౌడ్, జె. విజయ్ ఆనంద్ గౌడ్, కృష్ణ, గంగారావు, మధు, నరసింహ, ఎం. ఎన్. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రాచర్ల విజయ కేతనం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాచర్ల జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి విజయ కేతనం ఎగరేశారు.ద్వితీయ సంవత్సరం ఫలితాలు విభాగంలో మెడిశెట్టి మధుహాసిత 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించగా, మేకర్తి అక్షయ 973 మార్కులు సాధించింది.వీ్రా.జ విభాగంలో ప్రణయ్ 975 మార్కులు, చెవుల హర్షిత 953 మార్కులు సాధించారు.జ.జు.జ విభాగంలో లింగాల మనుషప్రియ 965 మార్కులు, ఈరవేణి సౌమ్య 936 మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సరం ఫలితాలు:వీ్రా.జ విభాగంలో 470 మార్కులకు గాను మోతె లక్ష్మి ప్రసన్న, తేజవత్ రాజేష్ ఇద్దరూ 461 మార్కులు సాధించారు.దీఖ్రా.జ విభాగంలో 440 మార్కులకు గాను చీకటి నీతిష 426 మార్కులు, జి. సంజన 421 మార్కులు సాధించారు.జ.జు.జ విభాగంలో 500 మార్కులకు గాను పి. సంపత్ 465 మార్కులు, ఎం. సతీష్ 414 మార్కులు సాధించారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఖ. చిరంజీవి, చైర్మన్ అయిత వెంకటేశ్వర్లు, సెక్రటరీ జప్ప. జయశ్రీ, డైరెక్టర్ ఏలూరు రాజయ్య, చేపూరి శ్రీనివాస్ మరియు ఉపన్యాస బృందం అభినందించారు.

# ఫస్ట్ ఇయర్లో అత్యధిక మార్కులు సాధించిన చిట్టి రాజేశ్వరి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన చిట్టి సోం కుమార్ కుమార్తె చిట్టి రాజేశ్వరి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రతిభ కనబరిచింది. మొత్తం 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాన్ని అందుకుంది. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యం రాజేశ్వరిని అభినందిస్తూ, ఆమె కృషి మరియు పట్టుదలను ప్రశంసించింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# తండ్రిని ఏడిపించొద్దు

మంచిర్యాల, ఏప్రిల్ 12 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, తన సోదరి కవిత కొత్త పార్టీ పెట్టే అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలిసారి స్పందించారు. రాజకీయ పార్టీని ఎవరైనా పెట్టవచ్చునని, అయితే పదవుల కోసం, వ్యక్తిగత సమస్యలతో పెట్టే పార్టీలు సక్సెస్ కావన్నారు. పిల్లలు తండ్రిని సంతోషపెట్టకపోయినా ఫర్వాలేదు గానీ.. ఏడిపించవద్దని వ్యాఖ్యానించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి హాజరైన కేటీఆర్.. మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా కవిత కొత్త పార్టీ పెడుతున్న అంశంపై స్పందిస్తూ.. అది ఆమె వ్యక్తిగతమన్నారు. "ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలైనా రావచ్చు. కానీ, ప్రజలు ఓట్లు వేయాలి కదా! వ్యక్తిగత బాధలు చూపిస్తే ప్రజలు నమ్మరు కదా! ఒకరిద్దరు వ్యక్తులు జైలుకు వెళ్లొచ్చి ముఖ్యమంత్రులు అయినంత మాత్రాన.. మళ్లీ అలా జరుగుతుందని అనుకోవడం పొరపాటు. జైలుకెళ్తే సీఎం అవుతారనుకోవడం భ్రమ" అని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రులుగా ఎన్టీఆర్, వైఎస్సార్, చంద్రబాబు, కేసీఆర్ రాష్ట్రాన్ని చరిత్రలో నిలిచిపోయేలా పాలించారని, వారి స్ఫూర్తితో తాము ముందుకెళతామని చెప్పారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చిన తర్వాత పార్టీ రాజకీయంగా నష్టపోయిందన్నారు. బీఆర్ఎస్ పేరును తిరిగి టీఆర్ఎస్‌గా మార్చాలంటూ ప్రజల నుంచి డిమాండ్లు వస్తున్నాయని, ఈ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. దీనిపై తుది నిర్ణయం కేసీఆర్‌దేనన్నారు. అయితే టీఆర్ఎస్ అనే పేరు ప్రస్తుతం ఖాళీగా ఉందని, ఎవరైనా దానిని పెట్టుకోవచ్చని కవిత ఇటీవల వ్యాఖ్యానించిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాగా, తమ కుటుంబంలో ఎలాంటి పదవుల గొడవలు లేవని కేటీఆర్ అన్నారు. గతంలో తాము చిన్న చిన్న తప్పులు చేశామని, ఆ లోపాలను సరిదిద్దుకుంటామని చెప్పారు. టీడీపీలో నాయకులు నేరుగా కార్యకర్తలతో మమేకమవుతారని, బీఆర్ఎస్‌లో అది లోపించడం వల్లే ఓడిపోయామని తెలిపారు. గతంలో ఎమ్మెల్యే కేంద్రంగా రాజకీయాలు చేశామని, ఇకపై కార్యకర్తలను కేంద్రంగా చేసుకుని రాజకీయాలు చేస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యలపై స్పందిస్తూ.. వారికి తాము కూడా పూర్తిగా న్యాయం చేయలేకపోయి ఉండవచ్చునని, అన్నీ చేశామని కూడా తాము చెప్పడం లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలపై తాను 2027లో పాదయాత్ర చేపడతానని కేటీఆర్ ప్రకటించారు. పదేళ్ల కాలంలో పార్టీకి, ప్రజలకు మధ్య దూరం పెరిగిందని, దానిని తగ్గించేందుకు అన్నివిధాలా ప్రయత్నిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని లోపాలను కేసీఆర్ బహిరంగంగానే అంగీకరించారని గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి నాయకత్వాన్ని సమన్వయం చేసుకోవడంలో తాము విఫలమయ్యామన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి లక్షలాది మంది కార్మికులు గల్ఫ్ దేశాల్లో ఉన్నప్పటికీ, వారి ప్రయోజనాల కోసం సరైన 'గల్ఫ్ పాలసీ'ని తీసుకురాలేకపోయామని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కొన్ని రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంతో ఇలాంటి లోపాలు తలెత్తాయన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో దోచుకో.. దాచుకో పథకం మాత్రమే నడుస్తోందని కేటీఆర్ అన్నారు. అందుకే ముఖ్యమంత్రితో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడే దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆదివారం మంచిర్యాలలో బీఆర్ఎస్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణిలో ముఖ్యమంత్రి బావమరిది సృజన్‌రెడ్డి కనుసన్నల్లో కాంట్రాక్టులు ఇస్తున్నారని ఆరోపించారు. టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్‌ను అడ్డం పెట్టుకొని సృజన్‌రెడ్డి రూ.వేల కోట్లు సంపాదిస్తున్నారని ధ్వజమెత్తారు. తాము ఇచ్చిన 16వేల వారసత్వ



ఉద్యోగాలపై కాంగ్రెస్ ఏసీబీ విచారణ జరుపుతామంటోందని, ముందుగా సీఎం బావమరిది మీద ఎంక్వైరీలు వేయాలని డిమాండ్ చేశారు.డీలిమిటేషన్ వల్ల రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలు పెరుగుతాయని, దీంతో బీఆర్ఎస్‌కు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు వస్తాయని కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్‌లో అన్నారు. ప్రస్తుతం ఉన్న నిష్పత్తి ప్రకారం డీలిమిటేషన్ చేపడితే ఎవరికీ అభ్యంతరాలు ఉండవన్నారు. పార్లమెంటులో ప్రస్తుతం ఎంపీ స్థానాల్లో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం వాటా ఉందని, ఇకపైనా ఈ శాతం తగ్గకుండా డీలిమిటేషన్ చేపట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తాము ఎవరితోనూ పొత్తు పెట్టుకోబోమని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లోనూ బీజేపీతో కలిసి పోటీ చేయబోమని, బీఆర్ఎస్ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని స్పష్టం చేశారు. పొత్తులు తమకు కలిసిరావన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చగలిగితే తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

# ఆర్‌సీబీ ధనాధన్..

## సాల్ట్, కోహ్లీ, పటిదార్ వీర విహారం

## ముంబైపై బెంగుళూరు అద్భుత విజయం

**ముంబై:** డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అదరగొట్టింది. ఆదివారం వాంఖడే వేదికగా జరిగిన హైస్కోరింగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 18 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై అద్భుత విజయం సాధించింది. ప్రముఖ సింగర్ ఆశా భోంస్లేకు ఘన నివాళులు అర్పించిన ఇరు జట్ల ప్లేయర్లు నల్లరిబ్బన్లు ధరించి మ్యాచ్ బరిలో దిగారు. టాస్ గెలిచిన ముంబై.. ఆర్‌సీబీని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది.వరుస మ్యాచ్‌ల్లో విఫలమవుతున్న ఫిల్ సాల్ట్(36 బంతుల్లో 78, 6ఫోర్లు, 6సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగగా, విరాట్ కోహ్లీ(38 బంతుల్లో 50, 5ఫోర్లు, సిక్స్), రజత్ పటిదార్(20 బంతుల్లో 53, 4ఫోర్లు, 5సిక్స్‌లు) అర్ధసెంచరీలతో ఆర్‌సీబీ 20 ఓవర్లలో 240/4 స్కోరు చేసింది. ముంబైపై ముంబైలో ఆర్‌సీబీకి ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. లక్ష్యఛేదనలో ముంబై 20 ఓవర్లలో 222/5 స్కోరు చేసింది. రూథర్‌ఫర్డ్(31 బంతుల్లో 71 నాటౌట్, ఫోర్, 9సిక్స్‌లు)ఒంటరిపోరాటం చేశాడు. బౌల్ట్ బౌలింగ్‌లో డీప్ స్వేర్ లెగ్‌లో కోహ్లీ కండ్లు చెదిరే రీతిలో సిక్స్‌తో ఖాతా తెరువగా, తానేం తక్కువ కాదన్నట్లు సాల్ట్ కూడా జత కలువడంతో పరుగుల వరద మొదలైంది. ముఖ్యంగా సాంట్నర్ వేసిన ఐదో ఓవర్‌లో సాల్ట్ హ్యాట్రిక్ సిక్స్‌లకు తోడు ఫోర్‌తో 22 పరుగులు పిండుకున్నాడు. ఇక లాభం లేదనుకుని బుమ్రాను దించగా ఆరు పరుగులు వచ్చినా పవర్‌ప్లే ముగిసే సరికి వికెట్ కోల్పోకుండా 71 పరుగులు చేసింది.బౌలింగ్ మార్పుగా వచ్చిన మయాంక్‌ను హ్యాట్రిక్ ఫోర్లకు తోడు సిక్స్‌తో సాల్ట్ మరోమారు చెలరేగి 25 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని శార్దుల్ విడదీయడంతో తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. సాల్ట్ ఔటైనా..కోహ్లీ, పటిదార్ అదే దూకుడు కొనసాగించారు. వచ్చిన బ్యాటర్ వచ్చినట్లు బౌండరీలు బాదడంతో వాంఖడే స్టేడియం హోరెత్తిపోయింది.భారీ లక్ష్యఛేదనలో ముంబైకి రోహిత్‌శర్మ(19) రిటైర్డ్‌హర్ట్ రూపంలో ఎదురుదెబ్బ తగిలింది.మిడిలార్డర్‌లో సూర్యకుమార్(33), హార్దిక్(40) ఆకట్టుకున్నా.. లాభం లేకపోయింది. ఆఖర్లో రూథర్‌ఫర్డ్..ఆర్‌సీబీ బౌలర్లను లక్ష్యంగా చేసుకుంటూ ఏకంగా తొమ్మిది సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. సహచరుల సహకారం లేకపోయినా రూథర్‌ఫర్డ్ పోరాటం ఆకట్టుకుంది.